RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 61 | మార్చి 20 శుక్రవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 61 | March 20 Fryday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


నేడు రాష్ట్ర బడ్జెట్ 2

## నాలుగు పథకాలకు

# గ్రీన్ సిగ్నల్

### కేంద్ర కేబినేట్ ఆమోదం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక ఆర్థిక నిర్ణయాలు, ఇండస్ట్రీ, వ్యవసాయం, రోడ్లు, ఎనర్జీ రంగాలకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా నాలుగు పథకాలను ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా పథకాలకు రూ.54,926 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. కేబినెట్ సమావేశం అనంతరం నిర్ణయాలను కేంద్ర సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరాలను మీడియాకు వెల్లడించారు. భారత ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ స్కీమ్ కేంద్ర కేబినెట్ దేశవ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడానికి 'భారత ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ స్కీమ్ (దీనాహూ)ని మంజూరుచేసింది. ఈ పథకానికి రూ.33,660 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ పథకం కింద వంద ఇన్వెస్ట్‌మెంట్ రెడీ, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పార్కులను దేశవ్యాప్తంగా అభివృద్ధి చేయనున్నారు. ప్రతి ఎకరానికి రూ.కోటి వరకు ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందించనున్నది. ఈ పథకం 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2031-32 వరకు అమలుకానుంది. సాధారణ ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ పార్క్ కనీసం వంద ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈశాన్య, కొండ ప్రాంతాల్లో ఈ పరిమితిని 25 ఎకరాలుగా నిర్ణయించారు. ఈ చొరవతో దేశ తయారీ రంగాన్ని, ఉద్యోగ కల్పనను వేగవంతం

➤ మిగతా 2వ పేజీలో..

## కవిత పార్టీ పేరు

## తెలంగాణ ప్రజా జాగృతి

**- జనవరి 23న దరఖాస్తు చేసుకున్న మాజీ ఎమ్మెల్సీ**



**జన సంఘర్షణ డెస్క్ 19**

ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 సెక్షన్ 29ఏ కింద ఈసీకి అప్లికేషన్ పెండింగ్ లో పెట్టిన ఈసీ.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత పార్టీ పేరు తెలంగాణ ప్రజా జాగృతి జనవరి 23న దరఖాస్తు చేసుకున్న మాజీ ఎమ్మెల్సీ ప్రజాప్రాతినిధ్య చట్టం 1951సెక్షన్ 297 కింద ఈసీకి అప్లికేషన్ పెండింగ్లో పెట్టిన ఈసీ.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత మాజీ ఎమ్మెల్సీ కవిత కొత్తపార్టీని ఏర్పాటు చేయబోతున్నారని తెలిసిందే. తన పార్టీ పేరును తెలంగాణ ప్రజాజా గృతిగా పేర్కొంటూ ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 29ఏ కింద ఈ ఏడాది జనవరి 23న ఆమె ఎన్నికల కమిషన్ కు దరఖాస్తు చేసుకున్నారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయం టూ ఈసీ పెండింగ్ లో పెట్టింది. నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆమె ఢిల్లీ హై కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఇవాళ వాదనలు జరిగాయి. సాంకేతిక తప్పులను సరిదిద్ది మళ్లీ ఈసీఐకి పంపినట్లు కవిత తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై ఈసీఐ తరపు న్యాయవాది స్పందిస్తూ కవిత కొత్త పార్టీ దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు తెలిపారు.

## ఐదుగురు విప్‌ల నియామకం

**హైదరాబాద్ జనసంఘర్షణ :**

శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వ విప్‌ల నియామకం జరిగింది. మండలిలో ప్రభుత్వ విప్‌లుగా ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ నియామకం కాగా, శాసనసభలో ఎమ్మెల్యేలు విజయరమణారావు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశం నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు



**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణ వ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. గత రెండు రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కూడా తగ్గడంతో ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం కలిగింది. అయితే మరో రెండు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

శుక్ర,శనివారాల్లో ఉష్ణోగ్రతలు తగ్గనున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ రెండు రోజులు ఈదురుగాలులు, ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

శుక్రవారం నాడు ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.

శనివారం నాడు ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, హనుమకొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# గ్యాస్‌ప్లాంట్‌పై దాడి



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

గల్ఫ్ దేశాల్లో పరిస్థితులు రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ తన దాడులను ఉద్ధృతం చేసింది. తాజాగా ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ ప్లాంట్ 'రాస్ లాఫాన్'పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఈ ఘటనతో అంతర్జాతీయ చమురు, గ్యాస్ మార్కెట్లలో తీవ్ర గందరగోళం నెలకొంది. పూర్తిగా నిలిచిపోయిన గ్యాస్ ఉత్పత్తి ఈ దాడుల కారణంగా ఖతార్‌లో ఎల్‌ఎన్‌జీ ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. అమెరికా, ఆస్ట్రేలియా, రష్యాతో పాటు ఖతార్ కూడా ప్రపంచంలోనే అగ్రగామి ఎల్‌ఎన్‌జీ ఉత్పత్తిదారులలో ఒకటి. అయితే, ఇలా జరగడం ఇది తొలిసారి కాదు. మార్చి మొదటి వారంలో కూడా ఖతార్ గ్యాస్ క్షేత్రాలపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద సహజ వాయువు ఎగుమతిదారు 'ఖతార్ ఎనర్జీ' తన ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది. ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ ఫీల్డ్‌పై (ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ నిల్వలున్న ప్రాంతం) ఇజ్రాయెల్ చేసిన దాడికి ప్రతీకారంగానే ఇరాన్ ఈ దాడులకు పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో టెన్షన్.. నిలిచిన నౌకలు ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ యుద్ధం క్రమంగా గల్ఫ్ ప్రాంతమంతా విస్తరిస్తోంది. ఇరాన్ ఇంటెలిజెన్స్ చీఫ్ ఇస్మాయిల్ ఖతీబ్‌ను ఇటీవల అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. దీనికి ప్రతిగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేస్తూనే.. ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థను దెబ్బతీస్తోంది. ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు వాటా ఉన్న కీలకమైన 'హోర్ముజ్ జలసంధి' ఇప్పుడు యుద్ధభూమిగా మారింది. దాడుల భయంతో సుమారు 700కు పైగా సరుకు రవాణా నౌకలు సురక్షిత

➤ మిగతా 2వ పేజీలో..

# నాలుగు పథకాలకు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి..** చేయనుంది. పత్తికి ఎమ్మెస్పీ కేంద్ర కేబినెట్ 2023-24 పత్తి సీజన్‌లో కనీస మద్దతు ధర (మీస్రా) కార్యకలాపాల నిర్వహణ కోసం వెచ్చించిన రూ.1,718 కోట్ల వ్యయాన్ని తిరిగి చెల్లించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 వరకు కొనసాగిన ఈ సీజన్‌లో పత్తి ధరలు ఎంఎస్‌పీ కంటే దిగువకు పడిపోవడంతో రైతులకు అండగా నిలిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం 'కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (జజ×) ద్వారా రైతుల నుంచి పత్తిని ఎంఎస్‌పీ ధరకు సేకరించింది. ఈ ప్రక్రియ ద్వారా 7.25 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగా లబ్ధి పొందారు. మొత్తంగా 33 లక్షల పత్తి బేళ్లను సేకరించారు. ఈ సేకరణల ద్వారా రైతులకు సహాయం రూపంలో మొత్తం రూ.11,712 కోట్లు అందించారు. 2023-24 పత్తి సీజన్‌లో రైతులు మొత్తంగా 325 లక్షల బేళ్ల పత్తిని ఉత్పత్తి చేశారు.

రోడ్లు-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

జాతీయ రహదారి అనుసంధానాన్ని బలోపేతం చేసే దిశగా ఒక కీలక అడుగు వేసింది. జాతీయ రహదారి-927లోని బారాబంకి నుంచి బహ్రాయిచ్ వరకు ఉన్న విభాగాన్ని 4-లేన్లుగా విస్తరించేందుకు రూ.6,969 కోట్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 101.515 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టు ఉత్తర ప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆర్థిక, సామాజిక, లాజిస్టిక్స్ కేంద్రాలను అనుసంధానించే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ), బారాబంకి నుంచి బహ్రాయిచ్ వరకు 4-లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ జాతీయ రహదారి-927 నిర్మాణానికి రూ.6,969.04 కోట్ల వ్యయంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్ఎం)లో ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో సివిల్ పనులకు సుమారు రూ.3,485.49 కోట్ల వ్యయం కాగా.. భూసేకరణకు అదనంగా రూ.1,574.85 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రత్యక్షంగా 36.54 లక్షలు, 43.04 లక్షల పరోక్ష ఉపాధి అవకాశాలను కల్పించనుంది.

స్మాల్ హైడ్రోపవర్ డెవలప్‌మెంట్ స్కీమ్

కేంద్ర కేబినెట్ రూ.2,585 కోట్లు వ్యయంతో చిన్న హైడ్రోపవర్ స్కీమ్‌ని మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులు రన్-ఆఫ్-ది-రివర్ విధానం ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఇందులో డ్యామ్‌లు నిర్మించాల్సిన అవసరం ఉండదన్నారు. దేశంలో 7,133 సైట్లలో 21,000 వీఔ సామర్థ్యం ఉన్న చిన్న హైడ్రో ప్రాజెక్ట్‌లు సాధ్యమని మంత్రి చెప్పారు. ప్రస్తుతం 1,196 సైట్లలో 5,100 వీఔ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులు పనిచేస్తున్నాయన్నారు. వీటి సామర్థ్యం 1 వీఔ నుంచి 25 వీఔ వరకు ఉంటుంది. ఈ ప్రాజెక్టులు 2030-31 వరకు ఐదు సంవత్సరాల్లో అమలు కానున్నాయి. ఈ పథకం ద్వారా సుమారు రూ.15వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా.

# గ్యాస్‌ప్లాంట్‌పై దాడి

**మొదటిపేజీ తరువాయి..** ప్రాంతాల్లో నిలిచిపోయాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై చాలా తీవ్రంగా ఉండనుంది. ఎందుకంటే, మన దేశానికి అవసరమైన సహజ వాయువులో సగానికి పైగా అంతర్జాతీయ మార్కెట్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. అందులోనూ అత్యధికంగా ఖతార్ పైనే ఆధారపడుతున్నాం. "భారత్ తన సహజ వాయు అవసరాల్లో 50 శాతం అంతర్జాతీయ మార్కెట్ నుంచి దిగుమతి చేసుకుంటోంది. అందులో 40 శాతం ఎల్ఎన్‌జీ ఖతార్ నుంచే వస్తోంది. అంటే భారత్ మొత్తం ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో 20 శాతం కేవలం ఖతార్ వాటాయే. తాజా పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్, పారిశ్రామిక రంగాల్లో గ్యాస్ వినియోగాన్ని భారత్ తగ్గించుకోవాల్సిన పరిస్థితి రావొచ్చు." అని ఎనర్జీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణలో భారత్

ప్రస్తుతం భారత్‌లో రోజూ 189 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల (వీమీాజవీణ) సహజ వాయువు వినియోగం జరుగుతోంది. ఇందులో 97.5 ఎంఎంఎస్‌సీఎండీ గ్యాస్ దేశీయంగానే ఉత్పత్తి అవుతోంది. కానీ, యుద్ధ వాతావరణం కారణంగా గత వారం 47.4 ఎంఎంఎస్‌సీఎండీ గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వ రంగ గ్యాస్ కంపెనీలు.. దేశంలో గ్యాస్ కొరత రాకుండా ఎల్ఎన్‌జీ కోసం కొత్త ప్రత్యామ్నాయ మార్గాలను వెతికే పనిలో పడ్డాయి. ఇతర దేశాల నుంచి అత్యవసరంగా గ్యాస్ కొనుగోలు చేసేందుకు ఇప్పటికే కొత్త ఆర్డర్లు ఇచ్చాయి. పశ్చిమాసియాలో పరిస్థితులు త్వరగా సద్దుమణగకపోతే రానున్న రోజుల్లో ఇంధన రంగంలో మరిన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.

## చంద్రబాబు ఫోటోకు అగౌరవం

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వర్మ

**కాకినాడ,** : పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శ్రీవత్సవాయి సత్యనారాయణ వర్మ తరచూ వార్తల్లో ఉంటారు.. కాకినాడ జిల్లా కలెక్టర్ ను కలిసి పిఠాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోకు ప్రోటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేశారు.. సీఎం చంద్రబాబు నాయుడు ఫోటోను రెవెన్యూ స్టాంప్ సైజులో ఏర్పాటు చేసి అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని మండిపడ్డారు. అధికారులకు జ్ఞాపకశక్తి ఉండడం లేదని, సీఎం చంద్రబాబు ఫోటో ఏ సైజులో ఉండాలో వారికి ప్రోటోకాల్ తెలియడం లేదని కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.. ఒక మెమో జారీ చేసి అధికారులకు ఆ విషయంపై క్లారిటీ ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.. సీఎం చంద్రబాబు ఫోటో లేకుండా కార్యక్రమాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని అన్నారు వర్మ.. గత వారంలో పిఠాపురంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేసి వేదిక మీద
నుంచి కిందకు దిగిపోయారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ.

# నేడు రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్,** : 2026 -27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను 20న మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. శాసనమండలిలో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే కంటే ముందు.. ఉదయం 9.30 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. రాష్ట్ర బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. అనంతరం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు.

బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం శాసనసభ, మండలి వాయిదా పడనున్నాయి. శనివారం రంజాన్, ఆదివారం సెలవు కావడంతో ఆ రెండు రోజులు ఉభయ సభలకు సెలవు ప్రకటించారు. ఈ నెల 23 నుంచి అసెంబ్లీ సమావేశాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. 30వ తేదీ వరకు సభ కొనసాగనుంది.

ఈ నెల 16న బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగించారు. 17, 18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సభలో చర్చ జరిగింది. నిన్న రాత్రి 7 గంటల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించారు. అనంతరం సభ 20వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

## కాంగ్రెస్ సర్కార్‌ను ఆడిస్తున్న అధికారులు

### మీడియా చిట్‌చాట్‌లో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,** :

ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి.. కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూసీ ప్రాజెక్ట్‌ను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి?' అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని తప్పుడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విరుచుకుపడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను.. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్ట్‌పై సభలో మంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ సిఎస్ పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పదవీ కాలం పొడిగింపుపై గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన సర్వీసును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ఉత్తర్వులు అందాయి. తాజా పొడిగింపుతో రామకృష్ణారావు జూన్ నెలాఖరు వరకు తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. వాస్తవానికి రామకృష్ణారావు గతేడాది ఆగస్టు 31నే పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే.. రాష్ట్రంలో పాలనాపరమైన అవసరాలు, కీలక ప్రాజెక్టుల అమలు దృష్ట్యా ఆయన సేవలు మరికొంత కాలం అవసరమని భావించిన ప్రభుత్వం, గతంలోనే ఏడు నెలల పొడిగింపు కోరింది. ఆ గడువు ఈ ఏడాది మార్చి 31తో ముగియనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కేంద్రానికి విన్నవించగా, సానుకూల స్పందన లభించింది.

# కోచింగ్ సెంటర్‌లో కుమారుడి అనుమానాస్పద మృతి

### న్యాయం చేయాలంటూ మహిళ ఆత్మహత్యకు యత్నం

**మార్కాపురం, మార్చి18** : మార్కాపురం జిల్లా కనిగిరిలో ఉద్రిక్తత నెలకొంది. సింగరాయకొండలోని నవోదయ కోచింగ్ సెంటర్‌లో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన తన కుమారుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తౌషిక్ తల్లి కనిగిరిలో మూడంతస్తుల భవనం పైకి ఎక్కి ఆత్మహత్యాయత్నాని కి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మహిళ ప్రమాదవశాత్తు కిందపడినా ప్రాణాపాయం కలగకుండా భవనం కింద వల ఏర్పాటు చేసి అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. అనంతరం అధికారులు ఆమెను నచ్చజెప్పి, చాకచక్యంగా కిందికి దించారు. దీంతో అక్కడి ప్రజలు,
కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా తౌషిక్ మృతిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## నగరంలో కల్తీపన్నీర్ తయారీ

### దాడి చేసి పట్టుకున్న అధికారులు

**హైదరాబాద్,** : కారం, చాయపత్త, పన్నీర్ ఇలా పలు రకాల ఆహార పదార్థాలను పలు రకాల రసాయనాలను ఉపయోగించి కల్తీ ఆహారపదార్దాలను తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు కొందరు కేటుగాళ్లు. ఈజీగా మనీ సంపాదించుకునేందుకు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తాజాగా సికింద్రాబాద్ లోని మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో వేల కిలోల్లో కల్తీ పన్నీర్ బయటపడడంతో అధికారులతో సహా అంతా షాక్ అయ్యారు. కల్తీ పన్నీర్ తయారీ కేంద్రంపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తో సహా ఖైరతాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రెండు వేల కిలోలకు పైగా కల్తీ పన్నీర్ ను సీజ్ చేశారు ఖైరతాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు. శ్రీ బాలాజీ డైరీ ప్రొడక్ట్స్, విజయ్ మిల్క్, కర్డ్ షాపు తో సహా ఆరు షాపులపై దాడులు చేశారు. శ్రీ బాలాజీ డైరీ ప్రొడక్ట్స్ లో 1600 కిలోల పన్నీర్ ను సీజ్ చేశారు. విజయ్ మిల్క్ అండ్ కర్డ్ షాప్ లో1000 కిలోల కల్తీ పన్నీర్ సీజ్ చేశారు. నిర్వాహకులు నగరంలో పలు ప్రాంతాల్లో కల్తీ పన్నీరు అమ్ముతున్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

## లాంగ్ వీకెండ్‌లో ప్రైవేట్ బాదుడు

### బస్సుల్లో ఇబ్బడిముబ్బడిగా రేట్లు

**హైదరాబాద్,** : సామాన్యుడికి సొంతూరి ప్రయాణం భారంగా మారుతోంది. వరుస సెలవులు రావడంతో నగరాల్లో నివసించే ఉద్యోగులు, విద్యార్థులు తమ స్వస్థలాలకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు దీనిని అదునుగా చేసుకుని ఛార్జీలను అడ్డగోలుగా పెంచేస్తున్నాయి. మార్చి 19న ఉగాది, 21న రంజాన్, 22న ఆదివారం కావడంతో మధ్యలో ఉన్న శుక్రవారం ఒక్క రోజు సెలవు పెడితే వరుసగా నాలుగు రోజులు పండుగను కుటుంబంతో గడపవచ్చని చాలామంది ప్రణాళికలు వేసుకున్నారు. అయితే.. ఆర్టీసీ బస్సులు, రైళ్లలో రిజర్వేషన్లు ఎప్పుడో నిండిపోవడంతో ప్రయాణికులకు ప్రైవేట్ ట్రావెల్స్ మాత్రమే ప్రత్యామ్నాయంగా మిగిలాయి. దీనిని ఆసరాగా చేసుకున్న కొన్ని సంస్థలు సామాన్యుల జేబులకు చిల్లు పెడుతున్నాయి. సాధారణ రోజుల్లో బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ప్రైవేట్ బస్సు ఛార్జీ సుమారు రూ. 1,500 నుంచి రూ. 2,000 మధ్య ఉంటుంది. కానీ ఈ లాంగ్ వీకెండ్ దృష్ట్యా కొన్ని ట్రావెల్స్ ధరలను ఏకంగా 3 నుంచి 4 రెట్లు పెంచేశాయి. నాన్ ఏసీ స్లీపర్ సీట్లకు కొన్ని ప్రముఖ ట్రావెల్స్ సంస్థలు ఒక వ్యక్తికి ఏకంగా రూ. 4,999 నుంచి రూ. 5,700 వరకు వసూలు చేస్తున్నాయి. ఏసీ స్లీపర్‌కు కొత్తగా అందుబాటులోకి వచ్చిన సర్వీసుల్లో కూడా టికెట్ ధర రూ. 5,300 దాటిపోయింది. హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే బస్సుల ఛార్జీలు కూడా గణనీయంగా పెరిగాయి. పండుగ రద్దీని బట్టి సాధారణ ధర కంటే రూ. 1,000 నుంచి రూ. 1,500 అదనంగా వసూలు చేస్తున్నారు. పెంచిన ధరలకు సంబంధించిన స్క్రీన్ షాట్లను ప్రయాణికులు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. 'విమాన ప్రయాణం కంటే బస్సు టికెట్ ధరలే ఎక్కువగా ఉన్నాయని, ఇలాగైతే ఇంటికి వెళ్లడం కంటే నగరంలోనే ఉండిపోవడం మేలు' అని నెటిజన్లు వాపోతున్నారు. సాధారణంగా దసరా, సంక్రాంతి వంటి పెద్ద పండుగల సమయంలో రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టి, అధిక ధరలు వసూలు చేసే ట్రావెల్స్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తుంటారు. కానీ.. ఇలాంటి 'లాంగ్ వీకెండ్స్' సమయంలో ప్రైవేట్ దోపిడీని అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.

## పిడుగుపాటుకు విద్యార్థి తండ్రి మృతి

**అమరావతి, మార్చి18** : ఎపిలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. పలుచోట్ల పిడుగులు పడ్డాయి. అమరావతిలో భారీ వర్షం కురిసింది. తుళ్లూరులోని మేరీ మాత హై స్కూల్‌కు సమీపంలో పిడుగుపడి ఓ విద్యార్థి తండ్రి మృతిచెందారు. కృష్ణాజిల్లాలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరులో వర్షం పడింది. విజయవాడలో ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. ఏలూరు జిల్లాలోని నూజివీడులో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో ఇంటి టెర్రస్ పైన పిట్టగోడ పాక్షికంగా ధ్వంసమైంది. పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, సత్యసాయి, నంద్యాల జిల్లాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడవద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ చెప్పారు.

## అకాల వర్షంతో పంటలకు తీవ్ర నష్టం

**కరీంనగర్,** : ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు కురిసిన వర్షానికి పలుచోట్ల పెద్దఎత్తున పంట నష్టం తలెత్తింది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెద్దపెల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి, మంగపేటల్లో తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న పంట నేలరాలింది. కరీంనగర్ జిల్లా వీణవంకలోనూ అపార పంటనష్టం జరిగింది. నర్సింగాపూర్‌లోనూ మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతింది. కొన్ని చోట్ల మామిడి పిందెలు రాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత రాత్రి కురిసిన వడగండ్ల వానకు.. చేతికొచ్చిన పంట నేలరాలింది. భారీగా పంట నష్టం తలెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. అకాల వర్షానికి మిర్చి రైతులు విలవిలలాడారు. మిర్చి కుప్పలపై టార్పాలిన్లు కప్పి పంటను కాపాడుకుంటున్నారు రైతులు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక


# ఎడపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో భోజనాలయం ప్రారంభం






**ఎడపల్లి (మార్చి 19):( జన సంఘర్షణ )**
ఎడపల్లి ప్రభుత్వ హైస్కూల్ లో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాల చందర్ స్వామికి ఘన స్వాగతం లభించింది.. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కల్సి ఆహ్లాదకరమైన వాతావరణం ఉగాది పర్వదినన హైస్కూల్లో పండగ వాతావరణం నెలకొంది . విద్యార్థులకు భోజనాలయం, స్టేజి షెడ్ సుమారు 20 లక్షల వ్యయంతో నిర్మించుకున్నారు...విద్యార్థులు 18 వేయులు, ఉపాధ్యాయులు ఒక్క లక్ష,పూర్వ విద్యార్థులు ఏడున్నర లక్షలు, అభయ ఫౌండేషన్ 9 లక్షలు అందరూ కలసి అద్భుతంగా నిర్మించుకొని ఈరోజు ప్రారబించుకున్నారు...డైనింగ్ హాల్‌ను ఎడపల్లి హైస్కూల్ హెచ్ ఎమ్ దంపతులు రవికుమార్ ప్రశాంతి చేతులమీదుగా అభయ ఫౌండేషన్ బాల చందర్ స్వామి అజ్ఞతో ప్రారబించారు...విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు బాగుండాలని ప్రభుత్వ హైస్కూలు లో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో వర్షం, కోతులబెడద, ఎండ తీవ్రత లోనుకాకుండా ఉండేందుకు అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాల చందర్ స్వామి అభయంతో వెలిసిన భోజనాలయన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు...ఈ సందర్భంగా బాల చందర్ స్వామి మాట్లాడుతూ యుగానికి అది ఉగాది పండుగ తెలుగు నూతన సంవత్సర విశిష్టత వివరిస్తూ మనిషి తనకోసం తాను జీవించడంకాదు ఇతరులకు తోచినంత సహాయం చేసినప్పుడు ఈ జన్మకు సఫలీకృతం అవుతామన్నారు...మానవ జన్మ చిన్నది. మనం ఎప్పుడు ఉంటమే పోతామే తెలియదు. ఉన్నపుడు అందరి మన్ననలు పొందాలని మానవత్వనికి ప్రాధాన్యతను తెలియజేశారు...అభయ ఫౌండేషన్ బాల చందర్ స్వామి,ఎడపల్లి సర్పంచ్ కె.రాం చందర్ కలిసి విద్యార్థులతో కలసి భోజనం చేశారు...ఈ కార్యక్రమంలో ఎడపల్లి ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు,ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

# అక్రమ సారాయి కట్టడి... నల్లబెల్లం భారీగా పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )**
మహబూబాబాద్ జిల్లా అక్రమ సారాయి తయారీపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్న నేపథ్యంలో, మరోసారి భారీ స్థాయిలో నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. అక్రమ సారాయి తయారీకి ఉపయోగించే నల్లబెల్లాన్ని లారీ ద్వారా తరలిస్తున్నట్లు గోప్య సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు, కురవి పోలీసులతో కలిసి సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో కురవి మండలం శివారు సోమ్లా తండా సమీపంలో అనుమానాస్పదంగా వెళ్తున్న లారీని పోలీసులు అడ్డగించి తనిఖీ చేశారు. తనిఖీల్లో లారీలో సుమారు రూ.8 లక్షల విలువ చేసే 70 క్వింటాళ్ల నల్లబెల్లం, అదనంగా 10 క్వింటాళ్ల పట్టిక (ఫెర్మెంటేషన్ పదార్థం) ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని, లారీని




సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి గుగులోత్ సుమన్ (మహబూబాబాద్), ఆరెపల్లి మధు, బొల్లా విజయ్ కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ఆపరేషన్‌లో టాస్క్ ఫోర్స్ సీఐ హతీరామ్, ఎస్సై తాహేర్ బాబా, కురవి ఎస్సై గంద్రాతి సతీష్, ఎస్సై జయకుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది సమ్మయ్య, హరిబాబు, నరేష్, బద్రు, బాబు పాల్గొన్నారు. జిల్లాలో అక్రమ సారాయి తయారీ మరియు రవాణాపై కఠినంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# హిందూ వాహిని ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ...







**బోధన్ : మార్చి19 జన సంఘర్షణ**
హిందూ వాహిని బోధన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా రాకాసిపెట్‌లోని ఆటో స్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ, ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన మింకీ వేణుజి మాట్లాడుతూ హిందువుల సంఘటితం కోసం హిందూ సమ్మేళనాలు నిర్వహించాలని గ్రామ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో రాకాసిపెట్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తోకల సాయిరెడ్డి, కోశాధికారి ఏశాల రవి, గ్రామ కమిటీ సభ్యులు గుంజరి రాములు, కందికట్ల శివయ్య, మల్లెపూల ప్రభాకర్, హనుమాన్ మందిరం అర్చకులు రాచప్ప, 11 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక బాలరాజు, ఏశాల సురేందర్, కందికట్ల శ్రీనివాస్, సతీష్, మణికంఠ, రమేష్, రవి, నాగేష్, హిందువాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో తెలుగు నూతన సంవత్సరాది పరాభవ నామ ఉగాది వేడుకలు..

- **స్వామివారిని దర్శించుకున్న ఎంఎల్ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి పుష్పమ్మ దంపతులు**

**బీర్కూరు:మార్చ్ 19 (జనసంఘర్షణ)**
తెలుగు నూతన సంవత్సరాది పరాభవ నామ ఉగాది పండుగ పురస్కరించుకొని గురువారం బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామివారిని అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహాయకులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పుష్పమ్మ దంపతులు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తెలుగు నూతన సంవత్సరాది ప్రభావ నామ ఉగాది పండుగ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితులచే ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఉగాది పండుగ పురస్కరించుకొని పోచారం శంభు రెడ్డి ప్రేమలో దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు తీర్థ ప్రసాదాలు నిర్వహించారు . దీనితోపాటు ఉగాది పండుగ సందర్భంగా ఇబ్రహీంపేట్ గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి గిరి చుట్టూ ప్రది క్షణాలు చేపట్టారు. కొన్ని దశాబ్దాల క్రితం వెంకటేశ్వర స్వామి కొండ చుట్టూ ఎడ్లబండ్లతో గిరి చుట్టూ ప్రదక్షణలు చేపడుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కాలక్రమేనా ఈ కార్యక్రమం మరుగున పడిందని ఆయన పేర్కొన్నారు. నేడు మాధవానంద స్వామి సలహా సూచనలతో పోచారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పున ప్రారంభమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ బాన్సు వాడ నియోజకవర్గ



పలు మండలాలైన బీర్కూర్, బాన్సువాడ, నసుర్లా బాద్, పోతంగల్ కోటగిరి రుద్రూర్ వర్ని చందూర్ మోస్రా మండలాల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ తెలుగు నూతన సంవత్సరాది ప్రభావ నామ ఉగాది పండగ సందర్భంగా ఎంతో ఆనందంగా ఎటువంటి కష్టాలు సమస్యలు ఉండకుండా ఉండాలంటూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ బోగవల్లి అప్పారావు, రైతు నగర్ గ్రామ సర్పంచ్ మద్దినేని నాగరాజుకుమారి నాగేశ్వరరావు, తిమ్మాపూర్ మాజీ ఉపసర్పంచ్ కోరిపల్లి రాంబాబు, తిమ్మాపూర్ మాజీ ఉప సర్పంచ్ నరసరాజు, వేద పండితులు, ఉప్పలపాటి సత్యనారాయణ, భక్తులు మహిళలు చిన్నలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అక్రిడిటేషన్లపై బిగ్ అప్‌డేట్

**మార్చి 19, జన సంఘర్షణ :**
డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులను వేరు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదని, నిజమైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నదే మా లక్ష్యం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు విపక్ష సభ్యులు జర్నలిస్టు సమస్యలపై అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన మంత్రి.. అక్రిడిటేషన్ల విషయంలో ప్రభుత్వం తొలుత 252 జీవోను ఇచ్చిందని అయితే జర్నలిస్టు సంఘాల నుంచి వచ్చిన ప్రతిపాదనలతో ఆ జీవోను సవరించి ఇచ్చామన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయములో కొంత మంది లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారు. అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఓ కమిటీని ఏర్పాటు చేశామని, ఇంకా ఏవైనా సవరణలు చేయాల్సిన అవసరం ఉంటే సర్క్యులర్ జారీ చేయడానికి కూడా ఈ ప్రభుత్వం భేషజాలకు వెళ్లబోదన్నారు.

**రెండు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీ:**
వచ్చే రెండు, మూడు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకు రాబోతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పాలసీ ఓ రూపానికి తీసుకువచ్చామని త్వరలోనే ఫైనల్ చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. కోర్టుల్లో ఆటంకాలు లేకుండా ఇళ్ల స్థలాల పంపిణీకి యోచిస్తున్నామన్నారు. జర్నలిస్టులుక ఇళ్ల స్థలాలపై ఇటీవల మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని అతి కొద్దిరోజుల్లోనే ఆ తీపికబురు వినిపిస్తామన్నారు. జర్నలిస్టుల ఉద్యోగాల భద్రతా విషయంలో ఈ ప్రభుత్వం వెనకడుగు వేయబోదన్నారు.

# పాత లింగాలలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ)**



ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, గ్రామ సర్పంచ్ కిన్నెర సుజాత, వార్డ్ మెంబర్లు, పాత లింగాల గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..గ్రామాభివృద్ధికి ఇలాంటి మౌలిక వసతుల పనులు ఎంతో అవసరమని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు.

# ఇల్లందు పీపుల్స్ డైరీ న్యూస్ ఇన్‌చార్జ్‌గా ఆదోని రవి నియామకం

- **టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘన సత్కారం**



**భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ)**
ఈరోజు ఇల్లందు నియోజకవర్గంలో ప్రముఖ తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆదోని రవికి పీపుల్స్ డైరీ న్యూస్ పేపర్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రవి గారికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆదోని రవి ఈ కొత్త బాధ్యతను చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పీపుల్స్ డైరీ న్యూస్ ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన టీఆర్ఎస్ నాయకులు, “రవి గారు ఎప్పటినుంచో ప్రజల మధ్య ఉండి వారి సమస్యల కోసం పోరాడుతున్న నాయకుడు. ఇప్పుడు మీడియా రంగంలో కూడా అదే నిబద్ధతతో పని చేస్తారని మేము విశ్వసిస్తున్నాం” అని తెలిపారు. ఆదోని రవి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని, ప్రజల సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకువచ్చే దిశగా పీపుల్స్ డైరీ వేదికగా పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ రామాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రత్యేక పూజలు...

**బోధన్ మార్చి19 జన సంఘర్షణ**
బోధన్ పట్టణం శక్కర్ నగర్ లోని శ్రీ రామాలయంలో బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మావతి శరత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినం పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో సీతా రామ లక్ష్మణు లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్ఛారణల నడుమ స్వామి అభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరికి ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు.



# నాగిరెడ్డిపేటలో ఉగాది జాతర..

❑ భారీగా ఎడ్లబండ్ల ఊరేగింపు ఉత్సవం..

నాగిరెడ్డిపేట:మార్చ్ 19 (జనసంఘర్షణ)

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలో ఉగాది పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలో నల్ల పోచమ్మ ఉగాది జాతర మొదటి రోజు ఎడ్లబండ్ల ఉత్సవం ఘనంగా జరిగింది. వేలాదిమంది మండల కేంద్రానికి హాజరై ఎడ్ల బండ్ల ఊరేగింపు ఉత్సవాలను తిలకించారు. ఉగాది జాతరలో భాగంగా ఉగాదినాడు నల్ల పోచమ్మ కు ఎడ్లబండ్ల ఊరేగింపు ఉత్సవం ప్రత్యేకతను చాటుకుంటుంది. చుట్టుపక్కల గ్రామాలే కాక కామారెడ్డి జిల్లా సరిహద్దు రాష్ట్ర నుండి భక్తులు ఎడ్లబండ్లను అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు తిలంగించడానికి మండలంలోని కృపగల గ్రామాల నుండి సుమారు 20000 మంది మండల కేంద్రానికి హాజరై ఎడ్లబండ్ల ఊరేగింపులు తిలకించారు. నల్ల పోచమ్మ మహిమాత్మాగా దేవతగా నమ్మే భక్తులందరూ ఈ ఉత్సవాలకు హాజరై ఎడ్లబండ్ల ఊరేగింపును తిలకించారు. గ్రామాలలో 18 పని అక్కుదారులు ఎడ్లబండ్లను అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. అలాగే పని వారితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చిన భక్తులు ఎడ్లబండ్లను అలంకరించి వారి మొక్కుబడులు తీర్చేందుకు ఎడ్లబండ్ల ఊరేగింపును నిర్వహించారు. మండల కేంద్రం భక్తులతో పోయింది ఎక్కడ చూసినా ఎడ్ల బండ్ల ఊరేగింపు తిలకించడానికి వేలాదిమంది గుంపులు గుంపులుగా చేరి ఎడ్లబండ్ల ఊరేగింపును తొలగించారు. ఎల్లారెడ్డి డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో వందల సంఖ్యలో పోలీసులను గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎడ్ల బండ్ల ఊరేగింపు ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఎటువంటి ఆటంకాలు జరగకుండా పగల బంద్ చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రంలో నల్ల పోచమ్మ జాతర ఎడ్లబండ్ల ఊరేగింపు ప్రశాంతంగా జరిగింది వేలమంది భక్తులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిలో ఘనంగా ఉగాది



❑ ఆలయాలకు ప్రత్యేక అలంకరణ..
❑ పోచమ్మ ఆలయం వద్ద ఎడ్లబండ్ల ప్రదర్శన..
❑ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పంచాంగ శ్రవణం..

ఎల్లారెడ్డి.మార్చ్ 19 (జనసంఘర్షణ)

తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగను ఎల్లారెడ్డిలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం పండుగను పురస్కరించుకొని ఉదయం ఆరు రుచుల సమ్మేళనంతో తయారుచేసిన ఉగాది పచ్చడిని సేవించారు. గృహాలను మామిడి తోరణాలు పూలతో ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఇంటి పెద్ద అందించే షడ్రుచుల పచ్చడిని సేవించి పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి స్థానిక పోచమ్మ ఆలయం, అయ్యప్ప ఆలయం, బిందెర్ విఠలేశ్వరాలయం, శ్రీరామ మందిరం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి తదితర ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. స్థానిక పోచమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలు ,రంగురంగుల కాగితాలు, ఆకుల తోరణాలు,కాషాయ జెండాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయం వద్ద భక్తులకు ఉగాది పచ్చడిని పంచారు. స్థానిక ఊరడమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన జరిపారు. ఎడ్లబండ్ల ప్రదర్శన కోసం వందలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనాన్ని చేసుకున్నారు. పలువురు భక్తులు ప్రత్యేక నైవేద్యాలు ఓడి బియ్యం తదితర వాటిని అమ్మవారికి సమర్పించారు ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో నాయకులు ప్రజలకు స్వాగతం పలుకుతూ పలువురు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. తెలుగు నూతన సంవత్సర పండుగ వేడుకలను ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**కన్యకా పరమేశ్వరి ఆలయంలో పంచాంగ శ్రవణం..**

తెలుగు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని స్థానిక వైశ్య భవన్లో కన్యకా పరమేశ్వరి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు, స్థానిక మునిసిపల్ ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో పండితోత్వములు కొండం బొట్ల రాజు పంతులు నేతృత్వంలో బ్రాహ్మణోత్తములు పంచాంగ శ్రావణం చేపట్టారు. పరాభవ నామ సంవత్సరం లో జరిగే పలు విషయాలను వివరించారు. వ్యాపారాలు, పాడిపంటలు , రాజకీయాలు తదితర వాటి స్థితిగతులను వారు ప్రజలకు తెలిపారు. పంచాంగ శ్రవణానికి హాజరైన వైశ్యులకు సిద్ధి శ్రీధర్ గుప్తా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. పండుగ సందర్భంగా పలు ఆలయాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు జరిపారు.

## శ్రీ నగరేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి మందిరంలో పంచాంగ శ్రవణం...

బోధన్ : మార్చి19 జన సంఘర్షణ




పరాభావ నామ సంవత్సర ఉగాది సందర్భంగా గురువారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో గల శ్రీ నగరేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీధర్ ఆచారి చే పంచాంగ శ్రవణం చేపట్టారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొని ఉగాది పచ్చడి రుచులను చూసి అనంతరం అర్చక స్వాములచే తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిద్ధాంతి శ్రీధర్ ఆచారి, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ మహారాజ్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్త రాజేశ్వర్ గుప్తా, గంజి వెంకటేశం గుప్తా, ప్రదీప్ గుప్తా, కంటాల రమేష్, పబ్బ మురళి, వాసర గంగాధర్, పార్శి శ్రీధర్ గుప్తా, మాశేటి రమేష్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా నూతన కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నియామకం

❑ అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బోస్లె నారాయణ రావు పాటిల్

భైంసా, మార్చ్19 (జన సంఘర్షణ)




నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా ఎంపికైన ప్రతి ఒక్కరికి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు బోస్లె నారాయణ రావు పాటిల్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎంపికైన ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు అంకితభావంతో పని చేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలపరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ ఏ.పావనివినయ్‌కి సన్మానం..

హైదరాబాద్ సిటీబ్యూరో /మార్చ్ 19( జనసంఘర్షణ )



పరభవనామ ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా చిక్కడపల్లి లోని పీపుల్స్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌కి సన్మాన కార్యక్రమము నిర్వహించారు. ముందుగా బ్రహ్మ శ్రీ అనిల్ కుమార్ శర్మ ఉగాది పంచాంగ శ్రవణం వినిపించగా అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎ.పావని వినయ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. గడిచిన 5 ఏళ్లలో కాలనీ వాసుల సమస్యలకు తక్షణ చర్యలు చేపట్టి పరిష్కరించడంతో పాటు, ముఖ్యంగా పార్క్ అభివృద్ధిలో కీలక బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్‌కి అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నేతలు శ్రీకాంత్, దామోదర్, పీ.నర్సింగ్ రావు, సత్తి రెడ్డి, శ్రీనివాస్, ఆనంద్ రావు, సాయికుమార్, హనుమంతు, అరుణ్ కుమార్ జ్ఞానేశ్వర్, నీరజ్, షేషికంత్, పీపుల్స్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేంకుమార్, కార్యదర్శి నారాయణ రావు, సభ్యులు మిద్ధలింగం, అఖిలేష్, ఆంజనేయులు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిలుముల నవీన్ కుమార్ నియామకం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 19,( జన సంఘర్షణ)



తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిలుముల నవీన్ కుమార్ లను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపులలో కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్, రాష్ట్ర ప్రత్యేక గౌరవ సలహాదారు కనకం వంశీ కిరణ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వడగళ్ల వాన..ఆందోళన చెందుతున్న రైతులు

రుద్రూర్: మార్చి19( జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం లో భారీ వర్షం కురిసింది. రుద్రూర్ మండలం కేంద్రంతో పాటు పక్కన మండలాలు కూడా. వర్ని, మోస్రా, చందూర్ ,రుద్రూర్, కోటగిరి, పోతంగల్ ఈ మండలాల సైతం ఇతర గ్రామాలలో తో పాటు సు లేమాన్ నగర్, అంబం ఆర్ రాత్రి ఉరుములు మెరుపులు తో కూడిన భారీ వర్షం కురిసింది. వడగాళ్ల వాన కురిసింది. మరో 15 రోజుల్లో వరి పంట చేతికందే సమయంలో అకాల వర్షం కురవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఈరోజు పరాభవ నామ నూతన సంవత్సరాది..

బాన్సువాడ: మార్చ్ 19 (జనసంఘర్షణ)



ఈరోజు పరాభవ నామ నూతన సంవత్సరాది పురస్కరించుకొని కోయగుట్ట గ్రామంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ మాల ధారణ స్వాములు భక్తిశ్రద్ధలతో ఉదయం నుండే పంచామృతం, అభిషే కాలు, చాలీసా పారాయణం తో ఆనందంగా నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టడం జరిగింది.

## బరంగ్ ఏడ్గిలో..ఘనంగా ఆదిజాంబవంతుని జయంతి

బీర్కూర్ :మార్చ్ 19 (జనసంఘర్షణ)



మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో మాదిగల మూల పురుషుడు, ఆదిజాంబవంతుని జయంతి వేడుకలను గురువారం బాబూ జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగారాం మాట్లాడుతూ జాంబవంతుడికి మరణం లేదని, మూడు యుగాలపాటు చిరంజీవిగా నిలిచిపోయాడని అన్నారు. అయన వారసత్వంలో తాము జన్మించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచకొండ బాలయ్య, బోయి లాలయ్య, రాచకొండ గంగారాం పట్వారి, రాచకొండ అశోక్, రాచకొండ లాలయ్య, రాచకొండ సాయిలు, రాచకొండ గంగాధర్, రాచకొండ జ్ఞానేశ్వర్, బోయి సాయిలు, బోయి చిన్న సాయిలు, బోయి రాములు, బోయి రాము, బోయి జైపాల్, బోయి సుధాకర్, కల్లేటి రవి, బొజ్జ సాయి బాబు, కాదేపురం చిన్న గంగాధర్, బోయి గంగాధర్, బోయి మొగులయ్య, బోయి శ్రీనివాస్, బోయి పోశెట్టి, రాచకొండ భీమయ్య, బస్వాపురం గంగాధర్, బోయి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం హైస్కూల్‌లో వాలీబాల్ టోర్నమెంట్


తవణంపల్లి మార్చ్ 19 (జనసంఘర్షణ)




తవణం పల్లి మండలం మల్ల కుంట పంచాయతీ కృష్ణాపురం హై స్కూల్ నందు ఉగాది సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ . మండల వైఎస్సార్సీపి కన్వీనర్ హరి రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. కన్వీనర్‌కి వైయస్సార్ పార్టీ నాయకులకు బ్యాండ్ వాయిద్యాలు ఊరేగింపుగవారికి ఘన సన్మానించారు ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో క్రీడలపై ప్రస్తుత యువతకు అవగాహన కలిగి ఉండాలని ఈ ఆటపాలలొ పాల్గొన్నవారుశారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని యువతలో మరింత క్రీడా ప్రోత్సాహాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కృష్ణాపురం వైఎస్ఆర్సిపి నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పూతలపట్టు నియోజకవర్గ యువత అధ్యక్షులు తేజ రెడ్డి, తవణంపల్లి మండల యువత అధ్యక్షులు చంటి, రమేష్ రెడ్డి, సాయి రెడ్డి, శివారెడ్డి, జయరాం రెడ్డి, సుగుణాకర్ రెడ్డి, రాజేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

సోమల, మార్చి 19 (జనసంఘర్షణ)



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సోమల మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెలుగువారి నూతన సంవత్సరారంభాన్ని సూచించే ఈ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలతో ఆలయాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మండలంలోని ప్రధాన దేవాలయాలలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అర్చకులు వేదమంత్రాల నడుమ దేవతామూర్తులకు అభిషేకాలు నిర్వహించగా, అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకొని దేవతలను దర్శించుకుని తమ కొత్త సంవత్సరాన్ని శుభారంభం చేసుకున్నారు. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం కూడా నిర్వహించారు. పండితులు కొత్త సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను వివరిస్తూ భక్తులకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. తీపి, చేదు, పులుపు, కారం వంటి రుచుల సమ్మేళనంగా ఉండే ఉగాది పచ్చడి జీవనంలోని అనేక అనుభవాలకు ప్రతీకగా భావిస్తూ భక్తులు స్వీకరించారు. ఆలయ ప్రాంగణాలు పూలతో, మామిడి తోరణాలతో అలంకరించబడి ఆకర్షణీయంగా కనిపించాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఉగాది పండుగను జరుపుకుంటూ ఆలయ దర్శనాలతో తమ రోజును ఆధ్యాత్మికంగా గడిపారు.

## బూరుగుపల్లి హనుమాన్ దేవాలయంలో ఘనంగా ఉగాది పంచాంగ పఠనం

బోయిన్పల్లి . మార్చ్19 . (జన సంఘర్షణ )



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని హనుమాన్ దేవాలయంలో పంచాంగ పఠనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సౌమ్య మహేష్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సంవత్సరం అయిన పరాభవ నామ సంవత్సరాన్ని ఆహ్లాదకర వాతావరణంలో స్వాగతించారు. ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమైన కార్యక్రమంలో పూజారులు పంచాంగ పఠనం నిర్వహించి, కొత్త సంవత్సరానికి సంబంధించిన రాశిఫలాలు, శుభముహూర్తాలు, వ్యవసాయం, వాణిజ్యం, వర్షపాతం వంటి అంశాలపై వివరాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఆసక్తిగా వినిపిస్తూ నూతన సంవత్సరంపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌమ్య మహేష్ మాట్లాడుతూ ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పంచాంగ పఠనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఉగాది వేడుకలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు కొనసాగించాలని గ్రామస్థులు కోరారు.

## దూపెల్లి గ్రామం జడ కొప్పు

◆ ఉగాది పండుగ పురస్కరించుకొని దుపెల్లి గ్రామంలో జడ కొప్పు

బోధన్ : మార్చి 19 జన సంఘర్షణ



రెంజల్ మండలంలో దూపెల్లి గ్రామంలో జడ కొప్పులో కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్. గురువారం రోజున ఉగాది పండుగ పురస్కరించుకొని దుపెల్లి గ్రామం రెంజల్ మండలంలో భక్త ఆంజనేయస్వామి హనుమాన్ మందిరంలో జరిగిన జడ కొప్పు కార్యక్రమంలో పి సాయి చైతన్య ఐపీఎస్. పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపిస్తున్న జూపల్లి గ్రామ అభివృద్ధి కమిటీకి అదేవిధంగా భక్తీశ్రద్ధలతో కోలాటల్లో అంగరంగ వైభవంగా జడ కొప్పు ఆడుతున్న సభ్యులకు పోలీస్ కమీషనర్ అభినందించినారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్, రెంజల్ ఎస్.ఐ చంద్రమోహన్, జూపల్లి గ్రామ సర్పంచ్ ధనుర్ నరసవ్వ సాయి రెడ్డి, ధూపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ భూమారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్, గ్రామ అభివృద్ధి సభ్యులు బాబన్న, లింగం, మహేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాముల మహాబిక్ష కార్యక్రమం

బోధన్ : మార్చి 19 జన సంఘర్షణ



బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో హనుమాన్ స్వాముల మహాబిక్ష కార్యక్రమంలో పాల్గొన్న విశ్వ హిందూ పరిషత్, జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతుల శశిధర్ . ఈ సందర్భంగా హనుమాన్ స్వాముల మాల ఆధ్యాత్మికతతో పాటు ధర్మం వైపు నడిపించే దిశగా ప్రేరణ ఇస్తుందని అన్నారు. బోధన్ చారిత్రాత్మక నగరమని, ఏకచక్ర పురమని, హైందవ సాంస్కృతిక వైభావానికి పేరు గాంచిందని, పాండవులు నడా యాడిన స్థలమని అన్నారు. అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ...బోధన్ పట్టణంలోని వంద స్థంబాల నిర్మాణానికి స్వాముల సంకల్పం, ఆశీర్వాదం అవసరమాని, ఎన్ని ఆటంకాలైన వంద స్తంభాల గుడి నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమం లో 400 మంది హనుమాన్ స్వాములు వివిధ వర్గాల ప్రజలు న్యాయవాదులు పెద్ద ఎత్తున యువకులు, మహిళలు, విహెచ్‌పి విభాగ్ కన్వినర్ కృష్ణ పాల్గొన్నారు.

## కవిత పార్టీ పేరు తెలంగాణ ప్రజా జాగృతి

◆ జనవరి 23న దరఖాస్తు చేసుకున్న మాజీ ఎమ్మెల్సీ

జన సంఘర్షణ డెస్క్ 19



ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 సెక్షన్ 29ఏ కింద ఈసీకి అప్లికేషన్ పెండింగ్‌లో పెట్టిన ఈసీ.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత పార్టీ పేరు తెలంగాణ ప్రజా జాగృతి. జనవరి 23న దరఖాస్తు చేసుకున్న మాజీ ఎమ్మెల్సీ ప్రజాప్రాతినిధ్య చట్టం 1951సెక్షన్ 297 కింద ఈసీకి అప్లికేషన్ పెండింగ్లో పెట్టిన ఈసీ.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత మాజీ ఎమ్మెల్సీ కవిత కొత్తపార్టీని ఏర్పాటు చేయబోతున్నారని తెలిసిందే. తన పార్టీ పేరును తెలంగాణ ప్రజాజా గృతిగా పేర్కొంటూ ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 29ఏ కింద ఈ ఏడాది జనవరి 23న ఆమె ఎన్నికల కమిషన్ కు దరఖాస్తు చేసుకున్నారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయం టూ ఈసీ పెండింగ్ లో పెట్టింది. నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆమె ఢిల్లీ హై కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఇవాళ వాదనలు జరిగాయి. సాంకేతిక తప్పులను సరిదిద్ది మళ్లీ ఈసీఐకి పంపినట్టు కవిత తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై ఈసీఐ తరపు న్యాయవాది స్పందిస్తూ కవిత కొత్త పార్టీ దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు తెలిపారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం...

బిక్కనూరు :మార్చ్ 19 (జనసంఘర్షణ)



క్రీడాలతో శారీరక, మాన సిక ఉల్లాసాని స్తాయని, క్రీడలను స్నేహ పూర్వకంగా ఆడు కోవాలని మండలంలోని కాచాపూర్ గ్రామ సర్పంచ్ పాలమాకుల జ్యోతి సంతోష్ గౌడ్ చెప్పారు. గురువారం గ్రామంలో కాచాపూర్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ..క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని చెప్పారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, నిరుత్సాహ పడకుండా రేపటి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామంలో పెద్ద ఎత్తున క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దశరథం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ కిష్టా గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింగరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాల్ రెడ్డి, పలువురు నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్న స్పందించని అధికారులు..

◆ రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

(రుద్రూర్:మార్చి19(జనసంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం అక్బర్ నగర్ గ్రామం వద్ద జోహార్ నగర్ కాలనీకి చెందిన మంగలి గంగారం అనే యువకుడు వర్ని నుంచి వస్తున్న బండి లైట్లు ఎదురుగా కండ్లకు మబ్బులు రావటంతో అదుపుతప్పి కంకర కుప్ప రోడ్డుపన్నులు నడుస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ కంకర కుప్పలు వేసి పెడుతున్నారు. రోడ్డు పై అనేక ప్రమాదాలు జరుగుతున్న రోడ్డు నిర్మాణ సంస్థ అధికారాలు స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రుద్రూర్- వర్ని రోడ్డు విస్తర్ల పనులలో భాగంగా మండలంలోని అక్బర్ నగర్ రహదారి పక్కన ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మంగళవారం రాత్రి రుద్రూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రుద్రూర్ నుండి వర్ని వైపుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అక్బర్ నగర్ గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో ఆ వ్యక్తికి యువకుడి ఎడమ పక్కన కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. యువకుడ్ని గురువారం రోజున హైదరాబాద్ హాస్పిటల్‌కి చికిత్స కోసము తరలించారు. రోడ్డు పక్కన సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, మొరం, కంకర కుప్పలు అడ్డుగా వేయడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రాణాలు పోతున్న రోడ్డు నిర్మాణం సంస్థ అధికారులు స్పందించడం లేదన్నారు. రెండో నెల 28 తారీకున రాత్రి 9 గంటల ప్రాంతంలో అగ్రికల్చర్ కాలేజ్ ముందు అక్బర్ నగర్ కు చెందిన గైని గంగారాం వ్యక్తి మూడో నెల శుక్రవారం రోజున తెల్లవారుజామున హాస్పిటల్ లో గైని గంగారాం మరణించారు. ఈ కంకర, కుప్పల ప్రమాదం వల్ల చాలామంది గాయాలకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం పనులు ఎంత తొందరగా ముగించుకుంటే అంత మంచిదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఈపూరు మిట్టపాళెం దళితులకు ఉగాది కానుక

- 14 మంది రైతులకు రూ.26.95 లక్షల చొప్పున చెక్కుల పంపిణీచేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి.
- రైతు బాంధవుడు సోమిరెడ్డి.





మనుబోలు, మార్చి 19(జన సంఘర్షణ):

2022లో వీరికి చెందిన 33 ఎకరాల భూములను ఏపీఐఐసీ ద్వారా సంతోషిమాత కంపెనీకి విక్రయం. ఎకరాకు కేవలం రూ.9 లక్షలే ధర నిర్ణయించి రూ.2.97 కోట్లు కట్టించుకున్న అప్పటి ప్రభుత్వం. గతంలోనే ఈ భూములకు సంబంధించి ఒక్కొక్కరు 77 సెంట్లకు అసైన్మెంట్ పట్టాలు పొందిన ఈపూరు మిట్టపాళెం దళిత రైతులు. కూటమి ప్రభుత్వం రాగానే ఈ విషయం తెలుసుకుని దళితులకు న్యాయం చేసే ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సంతోషిమాతకు 33 ఎకరాల భూమి అవసరం లేదని,,,11 ఎకరాలు తాము తీసుకునేందుకు సిద్ధమని ముందుకొచ్చిన గోకుల్ కంపెనీ. రూ.9 లక్షలకు కాకుండా మార్కెట్ వాల్యూకు అనుగుణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అప్పగించాలని అధికారులకు సూచించిన సోమిరెడ్డి. ఏపీఐఐసీ సర్వీసు చార్జీలు, చెట్లు, కట్టడాలకు ఇచ్చే పరిహారంతో కలిపి ఎకరాకు రూ.42 లక్షలు లెక్క కట్టిన అధికారులు. అందులో భాగంగా ఏపీఐఐసీ సర్వీసు చార్జీలు, చెట్లు, కట్టడాల పరిహారం పోను ఎకరాకు రూ.35 లక్షల చొప్పున, ఒక్కో రైతుకు 77 సెంట్లకు గాను రూ.26.95 లక్షల చెల్లింపు .చెట్లు, కట్టడాలు లేకపోయినప్పటికీ వాటికి సంబంధించి కంపెనీలు చెల్లించిన రూ.2 లక్షలను కూడా రైతులకే అందించేలా చూడాలని అధికారులకు సోమిరెడ్డి సూచనలు..ఉగాది సందర్భంగా నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముత్తుకూరు మండలం ఈపూరు మిట్టపాళెం దళిత రైతులకు చెక్కులు పంపిణీ చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, దొరువులపాళెం పంచాయతీ టీడీపీ నాయకులు..వైసీపీ పాలనలో రైతులకు రూ.9 లక్షలకే పరిమితమైన పరిహారాన్ని ఇప్పుడు రూ.35 లక్షలకు పెంచాం..అదనంగా మరో రూ.2 లక్షలు కూడా వచ్చేలా చూస్తున్నా. రైతుల ప్రయోజనాల విషయంలో నేను మొదటి నుంచి రాజీ లేని పోరాటం చేస్తున్నా. 1994లో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో జీవీకే బీబీఐ కంపెనీకి కేటాయించిన 2500 ఎకరాలకు సంబంధించిన పరిహారాన్ని రూ.35 వేలు నుంచి రూ.60 వేలకు పెంచేలా పోరాడా..వైఎస్సార్ హయాంలో పోర్టు, జెన్ కో, రిలయన్స్ కోసం 7 వేల ఎకరాల భూములు సేకరించారు..ఆ భూముల పరిహారాన్ని రూ.3 లక్షలు ఇస్తామంటే...కాదని పోరాటం చేసి రూ.7.75 లక్షల వచ్చేలా కృషి చేశా. పొలాల్లో హైటెన్షన్ పవర్ టవర్లు ఏర్పాటు చేసి రూ.50 వేలు చొప్పున పరిహారం ఇచ్చేవారు..ఆ టవర్ల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రూ.3.50 లక్షలు ఇచ్చేలా పోరాడి విజయం సాధించాం..ఈ రోజు అదే పరిహారం దేశమంతా అమలవుతోంది..ఇలా రైతులకు ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చిన పోరాడి విజయం సాధించానని చెప్పుకోవడానికి చాలా సంతోషంగా ఉంది..దొరువులపాళెంలో సాగరమాల రోడ్డు కోసం సేకరించిన పట్టా భూములకు ఎకరాకు రూ.24 లక్షలు మాత్రమే పరిహారం ఇచ్చారు. అక్కడే అసైన్మెంట్ భూములు కలిగిన దళితులకు ఈ రోజు రూ.35 లక్షల చొప్పున అందిస్తున్నాం. 2022లో 33 ఎకరాలకు రూ.2.97 కోట్లు కట్టించుకున్నారు...ఇప్పుడు 11 ఎకరాలకే దాదాపు రూ.4 కోట్లకు పైగా వస్తోంది. రాష్ట్రమంతా పరిశ్రమల ఏర్పాటుకు భూముల ధరలు తగ్గించి ప్రోత్సహిస్తుంటే, ఇక్కడ ఎక్కువ అడుగుతున్నారని కంపెనీల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేసినా మాకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పాను. నిత్యంపై రోడ్లపై నోరు పారేసుకుంటూ అడ్డంగా మాట్లాడటం కాదు...వాస్తవాలు మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యేకి హితవు పలుకుతున్నా. బండేపల్లిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు నేను అధికారుల ద్వారా ప్రయత్నం చేస్తుంటే కొట్టేస్తున్నామని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా, రెండేళ్లు మంత్రిగా వెలగబట్టి ఆ ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక్క చర్య తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మేం నుడాకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటుంటే కోర్టుస్టేల ద్వారా అడ్డుతగుతున్నారు. .రాజీకీయాల్లో గెలుపు, ఓటములు సహజం...రైతులు, పేదల విషయంలో మోసాలకు పాల్పడితే వారిని ఆ దేవుడే చూసుకుంటాడు.

# ఆ వార్నింగ్....కాంగ్రెస్ సీనియర్లకే

- ఆ పార్టీ సీనియర్లందరినీ తొక్కుకుంటూ సీఎం పదవి తెచ్చుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి
- రేవంత్ భాషను చూసి ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి
- బీఆర్ఎస్ నేతల భాష కూడా అట్లనే ఉంది
- ఇద్దరి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందమిది
- 'వందేమాతరం'ను బహిష్కరిస్తే చర్యలేవి?
- జాతీయ గేయాన్ని అవమానించినా మీకు పట్టదా?
- శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత స్పీకర్ కు లేదా?



కరీంనగర్, మార్చి 19(జన సంఘర్షణ):

ఒక్కొక్కరినీ తొక్కుకుంటూ సీఎం సీట్లోకి వచ్చానంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్‌లో ఎంతో మంది సీనియర్ నాయకులున్నరు. వాళ్లందరినీ తొక్కుకుంటూ వెళ్లి సీఎం పదవి తెచ్చుకున్నడు. ఈ మధ్య కొంతమంది సీనియర్లు అసమ్మతి మీటింగ్‌లు పెడుతున్నరు. వాళ్లను ఉద్దేశించే సీఎం ఆ వార్నింగ్ ఇచ్చినట్లుంది' అని అన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తే గెలిచి సీఎం పదవిలోకి వచ్చానని చెబితే అందరూ హర్షిస్తారే తప్ప ఈ తొక్కుకుంటూ పదవుల్లోకి వస్తామనడం ఏమిటో ఆయనే సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ సైతం తొక్కుకుంటూ వస్తున్న రేవంత్ రెడ్డిపైనే ఆధారపడి 05 రాష్ట్రాల ఎన్నికల బాధ్యతలను అప్పగించారని అన్నారు. ఆ ఎన్నికల్లో సర్వేల దగ్గర నుండి పైసలు సమకూర్చే వరకు అన్ని బాధ్యతలు రేవంత్ రెడ్డికే అప్పగించారని, ఇదే విషయంపైనే మొన్న ఢిల్లీ వెళ్లి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలతో చర్చించారని చెప్పారు. సీఎం వాడుతున్న భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల భాష సైతం అట్లాగే ఉందని, రెండు పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై బీఆర్ఎస్ నేతలు నిలదీయడం లేదని, బీఆర్ఎస్ నేతల అవినీతిపై కాంగ్రెస్ చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. గురువారం కరీంనగర్‌కు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా స్థానిక మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చైతన్యపురిలోని తన నివాసంలో మీడియాతో, స్థానిక నేతలతో కలిసి ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. వారితో కలిసి ఉగాది పచ్చడి సేవించారు. భక్షాలు, పులిహోర ఆరగించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

హిందు బంధువులందరికీ, దేశ, విదేశాల్లోని తెలుగు ప్రజలందరికీ 'పరాభవ' నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పరాభవ అంటే... మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచలను ఓడించి విజయానికి పునాది వేసేది. మీ అందరికీ విజయవంతమైన సంవత్సరంగా మిగిలిపోవాలని మనస్పూర్తిగా నేను నిత్యం కొలిచే అమ్మవారిని వేడుకుంటున్నానని అన్నారు. వందేమాతరం గేయ ఆలాపన సందర్భంగా అసెంబ్లీలో గవర్నర్, మండలి చైర్మెన్, స్పీకర్, సీఎం, మంత్రుల సమక్షంలోనే మజ్లిస్ ఎమ్మెల్యేల బహిష్కరించడం దుర్మార్గమని అన్నారు. భారత జాతీయ గేయాన్ని, భారతమాతను అవమానించారు. రాష్ట్రపతి, గవర్నర్ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం తప్పనిసరి చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను మజ్లిస్ ధిక్కరించడం ఎంత వరకు కరెక్ట్? అని ప్రశ్నించారు. సభలో గవర్నర్, సీఎం, స్పీకర్, మండలి చైర్మెన్ సహా సభ్యులంతా ఉన్నారు. శాసనసభలో సభ్యులు తప్పు చేస్తే శిక్షించే అధికారం ఒక్క స్పీకర్‌కు మాత్రమే ఉంది. ఎందుకంటే స్పీకర్ శాసనసభ కస్టోడియన్. అయినా ఇంతవరకు నోటీసులు ఎందుకు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. ఇప్పటికే ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో స్పీకర్ ఇచ్చిన తీర్పుపట్ల ప్రజల్లో చులకన భావన ఏర్పడిందన్నారు. ఈ తరుణంలో వందేమాతరం ఆలాపనను మజ్లిస్ బహిష్కరిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు, దీనివల్ల శాసన వ్యవస్థపట్ల, స్పీకర్ పట్ల ప్రజల్లో మరింత చులకన భావం ఏర్పడుతుందని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదు. స్పీకర్‌కు కేంద్రం ఇచ్చిన ఉత్తర్వుల సంగతి తెలుసా? అధికారులైనా ఆయన దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు స్పందించలేదు? భారతీయ పౌరులంతా వందేమాతరం ఆలపించాల్సిందే. ఎవరైతే వ్యతిరేకిస్తే వాళ్లను కటకటాల్లోకి నెట్టి భారతీయత అంటే ఏమిటి? భారతీయత గొప్పదనం ఏమిటో చూపించేవాళ్లమని అన్నారు. కాంగ్రెస్‌కి అనుగుణంగా స్పీకర్ వ్యవహరిస్తే ఎలా? శాసనసభ గౌరవాన్ని ఇనుమడింపజేయాల్సిన బాధ్యత మీపై ఉంది. మీరే చూసీచూడనట్లు ఉంటే సభ హుందాతనాన్ని కాపాడేదెవరు? ప్రజాస్వామ్యవాదులంతా మజ్లిస్ తీరును ఖండించాలని అన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి గుణం పాఠం చెప్పాలి. అంతేగాదు, బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం నేతలు పడుకున్నా వందేమాతరం గుర్తుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒవైసీ అప్పడప్పుడు వచ్చి దేశభక్తుడిని అని చెప్పుకోవడం కాదు. ఆచరణలో చూపాలి. అయినా ఉగ్రవాదులను తన కాలేజీలో పెట్టుకుని దేశభక్తి మాట్లాడే ఒవైసీ మాటలను నమ్మేదెవరు? అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా అధిగమిస్తూ 2019 నుంచి 'కిసాన్ సమ్మాన్ నిధి' పేరుతో ఏటా మూడు సార్లు రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. 22వ విడతగా మొత్తం 9 కోట్ల 32 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18 వేల 640 కోట్లు జమ చేశారు. 7 ఏళ్లలో మొత్తం 4 కోట్ల 9 లక్షల కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేశారని తెలిపారు.

# ముగిసింది పదవీ కాలం మాత్రమే..నాలో సేవాభావం, సేవా గుణం కాదు

బంగారుపాలెం, మార్చి 19(జన సంఘర్షణ):



బంగారుపాలెం మండల కేంద్రంలోని తుంబకుప్పం సర్పంచ్ లీలావతి అమ్మ కుమారుడు మంజునాథ్ ఊపిరి ఉన్నంత వరకు గ్రామం ప్రజలకు అండగా ఉంటానని, మీకు ఏ చిన్న సమస్య వచ్చినా నా ఇంటి తలుపు తెరిచే ఉంటుంది. నాకు అండగా నిలిచిన సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా కృతజ్ఞతలు, ధన్యవాదాలు... ముఖ్యంగా నా యువతకు, నా టీమ్ కి రుణపడి ఉంటాను... నాకు తెలిసి తెలియక ఎవరినైనా నొప్పించి ఉంటే మన్నించాలి..గ్రామం వార్డు అభివృద్ధికి వ్యక్తిగతంగా నాకు అండగా ఎం.కె విద్యాసాగర్ రెడ్డి. అన్న కుటుంబానికి, ముఖ్యంగా గ్రామ ప్రజలకు కాలనీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయ్యేదాకా ప్రజల కోసం పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తాను అని ముక్త కంఠంతో స్పష్టం చేస్తున్నాను.

# మానవతా మూర్తి మా జననేత/ జలీల్ భాయ్

- ఎమ్మెల్యే సునీల్

కోట, మార్చి 19(జన సంఘర్షణ):



రంజాన్ పండుగను పురస్కరించుకొని గ్రీన్ ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో కోటలోని ఎస్ కే బి ఆవరణలో కన్నుల పండుబాగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ విచ్చేసి రంజాన్ తోఫాను పేద ముస్లింలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ మాట్లాడుతూ మనసున్న మానవతావాది పేదల పాలిటి పెన్నిధి గ్రీన్ ఫౌండేషన్ అధినేత షేక్ జలీల్ అహ్మద్ అని ప్రశంసల జల్లుల కురిపించారు. ఈ మహత్కార్యము సుమారు 18 సంవత్సరాల నుండి జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషదాయకమన్నారు. ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన సేవాభావ మనసుతో ఆయన ఈ కార్యక్రమాన్ని జరిపించడం ఎంతో ముదావహం అన్నారు. ఈ కార్యక్రమానికి తమ వంతుగా సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ రథసారధి అయిన షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింలలో స్థితి మంతులుగా ఉన్నవారు వారి సంపాదనలో 25% ఇలాంటి జకాత్ కార్యక్రమానికి సహకారం అందించాలని అప్పుడే అల్లా వారికి మంచి భవిష్యత్తును కలిగిస్తానన్నారు. 2003 నుంచి ఈ కార్యక్రమం నిరాటంకంగా జరిపిస్తున్నామని ఎందుకు ఎస్కో ఆర్గనైజేషన్ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. 2003లో మా ఆప్త మిత్రుడు షాజహాన్ ఈ గ్రీన్ ఫౌండేషన్ సంస్థ స్థాపనకు ముఖ్య కారకుడు అన్నారు. ఈ సమస్య ప్రతి సంవత్సరం సక్రమంగా కార్యక్రమం నిర్వహించేందుకు సహకరిస్తున్న గ్రీన్ ఫౌండేషన్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం ఆరువందల మంది పేద ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాను ఎమ్మెల్యే సునీల్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మోహన్ రెడ్డి, మధు యాదవ్ శ్రీధర్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, పాదర్తికోటారెడ్డి, తీగల సురేష్ బాబు, వెంకట కృష్ణయ్య ,ఎంపీటీసీ శంషుద్దీన్, తీగల సురేష్, తిరుమల శెట్టి ఆ. మురళి కోటి, బంగిలరఘురామయ్య, వాకా విజయభాస్కర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, మార్చి 19(జన సంఘర్షణ):



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులకు, పండితులకు నూతన సంవత్సర పంచాంగ పుస్తకాలను అందజేసి అంజన్న సన్నిధిలో పండితులు చెప్పిన నూతన పంచాంగ శ్రవణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గంలో సర్పంచులు, వివిధ పాలకవర్గాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు ఉగాది వేదిక కావాలి

:- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి

గోదావరిఖని,మార్చి 19 -

రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉగాది పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దంపతులు హాజరై ఉగాది పచ్చడి,బచ్చాలు పంపిణీచేశారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు తెలుగు సంవత్సరాది పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.గత తొమ్మిది ఏళ్ల క్రితం తెలంగాణ సాంప్రదాయం సంస్కృతి ప్రతిబింబించేలా కేసిఆర్ నాయకత్వంలో ఉగాది వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో రైతులు,కర్షకులు,వివిధ వర్గాల ప్రజలు సంతోషాలతో జరుపుకున్నారని అన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక రైతులకు రైతుబంధు కొట్టాదని పేద ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.సింగరేణి కార్మిక అన్నలు కష్టపడి ఉత్పత్తి, ఆదాయం సాధించిన రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వారి ఎమ్మెల్యేలకు అభివృద్ధి పేరిట దోచిపెడుతుందని ఆరోపించారు.రామగుండం ప్రాంతంలో అభివృద్ధి పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం రానున్నదని తెలంగాణ సంస్కృతి ప్రజల ఆలోచనలకు తగ్గట్టుగా పాలన నిర్వహించి రైతన్నల కళ్ళలో ఆనందం నింపేలా రైతు రాజు చేసేలా ఉంటుందని కార్మికులు ప్రజలు మహిళలు అందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తారని కెసిఆర్ పాలనకు ఎదురుచూస్తున్న ప్రజల కు ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్,బక్కి కిషన్,మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలాడి శ్రీనివాసరావు,అనుముల కళావతి, పర్స స్వాతి, మేకల రామస్వామి,పొన్నం రాజన్న గౌడ్, రంగు దురా ప్రసాద్,అల్లి గణేష్,బోట్ల పోషం,మామిడాల రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో ఉగాది వేడుకలు




గోదావరిఖని,మార్చి 19 :-

రామగుండం ఏరియా -1 జియం కార్యలయం సమావేశహాలులో సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు, అధికారులకు,సూపర్ వైజర్లకు, యూనియన్ ప్రతినిదులకు,పుర ప్రజలకు ఆర్జీ-1 జియం లలిత్ కుమార్ శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భముగా జియం కార్యలయం ఉద్యోగులకు ఉగాది పచ్చడిని పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఆర్జీ-1 జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేకించి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ద ప్రకాష్ జ్యోతి ఐఎఎస్ చైర్మన్ అండ్ ఎండి.ఉగాది శుభాకాంక్షల సందేశాన్ని అధికారులకు మరియు ఉద్యోగులకు అందరికి ప్రత్యేకంగా తెలిపారు.శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో భాసిల్లాలని, ఆయురారోగ్యలతో వర్ధిల్లాలని తెలిపారు.వసంత రుతువులో వచ్చే ఉగాది పండగ మార్పునకు సంకేతమని మనం కూడా మార్పుకు అనుగుణంగా మన నడవడిని మార్చుకొని కొత్త ఒరవడికి స్వాగతించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ సుజోయ్ మజుందార్,ఎజియం క్వాలిటి నాగేశ్వర్ రావు,ఏజెంట్ చిలుక శ్రీనివాస్,పర్సనల్ మేనేజర్ యం. రవీందర్ రెడ్డి, (సియంవోఏఐ) ప్రతినిధి క్రాంతి కుమార్,జీఎం ఆఫీస్ ప్రతినిది ఏఐటీయూసీ ఇజ్జగిరి రాజు,డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి,వివిధ శాఖాధిపతులు, అధికారులు జిఎం ఆఫీస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పరాభవ నామ సంవత్సరం నగరానికి ప్రగతిదాయకం

:- మేయర్ మహంకాళి స్వామి






గోదావరిఖని,మార్చి 19 :-

పరాభవ నామ సంవత్సరశీ రామగుండం నగరానికి ప్రగతిదాయకమని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాభవమంటే పంచాంగ శ్రవణంలో చెప్పినట్టుగా ధర్మబద్ధంగా కష్టపడేవారికి విజయాన్ని, అవినీతి పరులకు అపజయాన్ని అందించే సంవత్సరమని, రామగుండంలో అవినీతి రహిత పాలన అందించి ధర్మబద్ధంగా పని చేసి అభివృద్ధి సాధిద్దామని అన్నారు. రెండేళ్ల కాలంలోనే రామగుండశీ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుండి సుమారు 800 కోట్ల రూపాయలు స్థానిక ఎంఎల్ఏ ఎంఎస్ రాజ్ ఠాకూర్ మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నారని మన పాలకవర్గం అంకిత భావంతో పనిచేసి అభివృద్ధి పనులు మరింత చురుగ్గా కొనసాగేటట్లు చేద్దామని అన్నారు.కాగా ఈ సంధర్భంగా పండితులు ఒజ్జల వేంకటేశ్వర శర్మ పంచాంగ శ్రవణం చేశారు.రామగుండం నగరానికి మంచి రోజులు నడుస్తున్నాయని మరో ఎనిమిది నెలల తరువాత ఉన్నత స్థానానికి చేరుకుంటుందని పంచాంగ శ్రవణంలో ఆయన పేర్కొన్నారు.శ్రీ రామ పాద క్షేత్రం కొలువై ఉన్న రామగుండం నగర గోదావరి తీరాన పుష్కర స్నానాలు ఆచరించడం శ్రేష్టమని తెలిపారు.రాశి ఫలాల వారిగా పరాభవ నామ నామసంవత్సర ఫలితాలు వివరిశీచారు.ఉగాది పచ్చడితో పాటు భక్ష్యాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య,పలువురు కార్పొరేటర్లు వారి కుటుంబ సభ్యులు,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,నగర పాలక సంస్థ సిబ్బంది,మెప్మా సిబ్బంది,ఆర్ పి లు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజల దాహాన్ని తీరుస్తున్న వాస్విక్ ఫౌండేషన్







బచ్చన్నపేట మార్చి 19.

ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ సూచనల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్దచలివేంద్రలనుఏర్పాటుచేసి ప్రారంభించడంజరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి హాజరై వారి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులు, కార్మికులు మరియు సాధారణ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందివ్వడం చాలా గొప్ప కార్యక్రమం అని ఆయన అన్నారు ఫౌండేషన్ నిర్వాహకులకు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ఫౌండేషన్ ద్వారా గత ఆరు సంవత్సరాలుగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని గుర్తు చేశారు. ఈ చలివేంద్రం ద్వారా వేసవికాలం అయిపోయేంతవరకు ప్రతిరోజూ ఉచితంగా చల్లని పరిశుభ్రమైన తాగునీరు అందించబడుతుంది అని స్థానిక ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి తెలిపారు. స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బచన్నపేట మండల ఇంచార్జి సభ్యులు ఆముదాల భూపాల్ రెడ్డి, జక్కుల యాకూబ్, నూకల నర్సిరెడ్డి, రెడ్డి ,శివరాత్రి బాలరాజు, మహిపాల్ రెడ్డి , ఉపేందర్, గణేష్ ,పవన్, ఉప సర్పంచ్ ,వార్డ్ సభ్యులు, నూకల రాజిరెడ్డి రాకేష్ రెడ్డి మధు రెడ్డి నవీన్ రెడ్డి శ్రీకాంత్ మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 58వ డివిజన్ లో ఘనంగా ఉగాది వేడుకలు

గోదావరిఖని,మార్చి 19 :-

58వ డివిజన్ అడ్డగుంటపల్లిలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు.సిలారపు కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు అడ్డగుంటపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తి భావంతో ప్రారంభమయ్యాయి.ముందుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ఉగాది పచ్చడి మరియు భక్ష్యాలను డివిజన్ ప్రజలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సూర్యదేవర జ్యోతి - వెంకటేశ్వరరావు హాజరై ఆశీస్సులు అందించారు.ఆలయ అర్చకులు దామోదర్,బండోజు సాగర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యువకులు వర్షిత్,కార్తీక్,బిట్టు, అజయ్,గుణ,కుమార్



తదితరులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.ఈ ఉగాది వేడుకలు స్థానిక ప్రజల్లో ఐక్యత, ఆనందం, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని మరింత బలపరిచాయి.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
20 మార్చి 2026

# దైవభక్తి చాటుకున్న బేజాడి బ్రదర్స్...

**పోచమ్మ గుడికి నిర్మాణానికి లక్ష రూపాయలు నగదు అందచేత...**



**బచ్చన్నపేట మార్చి 19**

ప్రజాసేవతో పాటు, దైవభక్తిలో ముందుండే తమ్మడపల్లి సర్పంచ్ బెజడి సిద్ధులు అన్నదమ్ములు తమ్మడపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి భారీ విరాళం అందించారు. శ్రీ పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం తమ్మడపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ బేజాడి సిద్దులు, బేజాడి బ్రాహ్మం, బేజాడి బీరప్ప గార్లు సంయుక్తంగా కలిసి రాసిన రూ. 1,00,000 ( అక్షరాల లక్ష రూపాయలు ) శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా వారు రాసిన రూ. 1,00,000 రూపాయలు కుల బంధువులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రజాసేవ చేయడమే మా లక్ష్యమని అన్నారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి కుటుంబానికి ఆ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలి అని గ్రామ ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ రెడ్డి , 1వ వార్డు సభ్యుడు సానిక కనకరాజు, 8వ వార్డు సభ్యుడు భవాని-రమేష్, పత్తి ప్రభాకర్, పద్మ అజేయ్ కుమార్, కుల పెద్దమనిషి ( ఉప సర్పంచ్ ) గొలకొండ నాగరాజు, చిట్టి ఎజెంట్లు ముక్క నాగయ్య, కొమ్ము నవీన్, కుల పెద్దలు మోత్కూరి మల్లయ్య, జేరిపోతుల నర్సయ్య, మోత్కూరి సిద్దయ్య, కుడుదుల ఎల్లయ్య, పిడుగు యాదగిరి, కొమ్ము క్రాంతి, సుంచు క్రాంతి, మోత్కూరి ప్రభాకర్ ,కొమ్ము సిద్దయ్య ,సుంచు కిష్టయ్య ,సుంచు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేత



**తుర్కపల్లి ,మార్చి 19 ప్రజా అక్షరం న్యూస్**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ముస్లిం సోదరులకు గ్రామ సర్పంచ్ బొత్త రాములు రంజాన్ తోఫా కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ వార్డు సభ్యులు సాగర్ల ఎల్లేష్ ,జల్ల గణేష్, మాడిశెట్టి మహేందర్, కలకుంట్ల సత్యనారాయణ ,ఉప్పర శ్రీకాంత్, రాయనబోయిన చందు, సీనియర్ నాయకులు చాప కిష్టయ్య, ఆవుల అశోక్, సాగర్ల బాలరాజు, శాగ బాలరాజు, ఆలేటి శ్రీశైలం, ఆవుల కృష్ణమూర్తి ,బర్ల అశోక్ రుద్దారు పాండు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**తుర్కపల్లి ,మార్చి 19 ప్రజా అక్షరం న్యూస్**

తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో సిసి రోడ్డు పనులను సర్పంచ్ దొనికెన రేణుక వెంకటేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్ ఆర్ ఈజిఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకల శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షులు వంగ నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ వంగ రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, యూత్ అధ్యక్షుడు సాయి చారి వార్డు సభ్యులు స్వప్న సంపత్, నాంసాని నరేష్, నల్ల సుగుణ పోచయ్య, పిడుగు కరుణాకర్ ,వంగ కరుణాకర్ రెడ్డి, నాయకులు వంగ దయాకర్ రెడ్డి, జల్దారు లక్ష్మణ్ ,జల్తారు శ్రీశైలం, పురుమాని సందీప్ ,జల్తారు మహేష్, బూసి మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, తూటి లింగం, వట్టిపల్లి కృష్ణ పాల్గొన్నారు

# ఇంటింటికి వాటర్ క్యాన్లు అందజేత

**పడమటి కేశవాపూర్ సర్పంచ్ విజయ సోములు**

**బచ్చన్నపేట మార్చ్ 19**

గ్రామంలోని ప్రతి ఇంటికి కొత్త వాటర్ క్యాన్లు అందించడం జరిగిందని పడమటి కేశవాపూర్ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు అన్నారు. గురువారం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం పురస్కరించుకొని క్యాన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంపిణీ చేసిన అనంతరం, అక్కడికి రాని వారి ఇంటింటికి వెల్లి వాటర్ క్యాన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రతిరోజు మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నామని, దానితోపాటు అవసరం ఉన్నవారు ఫిల్టర్ వాటర్ తెచ్చుకునేందుకు ఈ క్యాన్లు అందజేశామని వెల్లడించారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రొల్ల విజయ సోములు ఉప సర్పంచ్ తాడెం నరేందర్, ఈమైనా భాగ్య, తరిగొప్పుల బాలమణి,యాసరేని వెంకటేష్, గిద్దల రాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల తిరుపతి రెడ్డీ, సీనియర్ నాయకులు వేముల మహాదేవ్, జంగిటి ప్రభాకర్ తాడేం నర్సింలు, తరిగొప్పుల నర్సింలు,వనం బాలకిషన్, గడిల భాస్కర్ రెడ్డి, శేరి యాదగిరి,,గంగరమైన సుధాకర్, గజ్వేల్ రమేష్, గిద్దల బాలకిషన్, గద్దరాజు రాజు గిద్దల భాస్కర్, యూత్ అధ్యక్షులు వేముల, హరి కృష్ణ ఆరేపల్లి కర్ణాకర్, పెద్దారం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన సొంతింటి కల సాకారం...

**ఘనంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు:**

**చిట్యాల మార్చి 19 :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి విజయం గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే ఈ పథకం విజయానికి నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొ న్నారు.




Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Prin
Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana color
503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89